# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము: భూగర్భజల శాఖ.

చిన్న తరహా నీటి పారుదల అంశములైన బావులు, బోరు బావులు త్రవ్వకము, భూగర్భజల వినియోగము కొరకు మోటరు పంపు సెట్లు మొదలగు అంశములను సరిచూచుటకై, భారత దేశ ప్రభుత్వము ప్రపంచ బ్యాంకుతో జరిగిన ఒప్పందము ప్రకారము 1971 మార్చి మాసములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భూగర్భజల శాఖను స్థాపించినది, భూగర్భజల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చిన్న నీటి పారుదల శాఖ క్రింద భూగర్భజలశాఖ, సంచాలకుల వారి ఆధ్వర్యములో పనిచేయుచున్నది.

## భూగర్భజలశాఖ నిర్వహించు కార్యక్రమములు:

(1) రాష్ట్రములో త్రాగునీరు మరియు సేద్యము కొరకు నిర్మించు బావులు, బోర్ల కొరకు, శాస్త్రీయ పద్ధతిలో సరియైన స్థలములు ఎంపిక చేయును (2) భూగర్భజలాల నీటి మట్టములు సేకరించును మరియు వ్యవసాయము కొరకు భూగర్భజల స్వచ్ఛత కొరకు పరీక్షలు నిర్వహించును. (3) వివిధ ప్రాంతములలో గల భూగర్భజల నిల్వలు, వినియోగములపై నివేదికలు తయారు చేయును. (4) షెడ్యూల్ కులములు మరియు షెడ్యూల్ తెగలు వారి విషయములో సన్నకారు, చిన్నకారు రైతుల కొరకు వ్యవసాయ వినియోగార్థము బోరు బావులు నిర్మించును. (5) పట్టణ మరియు గ్రామీణ ప్రాంతములలో భూగర్భజలాల పెంపుదల కొరకు కృషిచేయును. పాటించవలసిన అంశములపై అవగాహన కలించును. (6) ఉపరితల మరియు భూగర్భజల మిశ్రమ వినియోగము పై నివేదికలు తయారు చేయును. (7) ఉప గ్రహ చిత్రపటముల సహాయముతో భూగర్భజలాల వనరులు మరియు వినియోగము పై నివేదికలు తయారుచేయును. (8) ఇతర నీటి వినియోగములైన పరిశ్రమలు, చెట్ల పెంపకము మొదలగు అవసరముల కొరకు భూగర్భజల సర్వేలు నిర్వహించి వారికి సంబంధింత నివేదికలు తయారు చేసి అనుమతులు మంజూరు చేయును.

## ఆంధ్ర ప్రదేశ్ నీరు, భూమి మరియు చెట్టు చట్టం — 2002.

సహజవనరులైన నీరు, భూమి మరియు వృక్ష సంపదలను పరిరక్షించుట కొరకై 18.04.2002 న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, ఎపివాల్టా చట్టము 2002 అను చట్టము చేసినది. ఈ చట్టము ప్రకారము మొదట ఇప్పటి వరకు ఉన్న అన్ని చిన్న నీటి వసతులను తప్పనిసరిగా మండల రెవెన్యూ కార్యాలయములో నమోదు చేయించుకొనవలెను. క్రొత్త వనరుల కొరకు మండల తహసిల్దార్ వారి ద్వారా భూగర్భజలశాఖకు దరఖాస్తు చేసుకొనవలెను. అందులకు డిప్యూటీ డైరెక్టరు, గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్, అనంతపురం వారి పేరున రూ. 1000 డిమాండు డ్రాఫ్టు తీసి దరఖాస్తుతో జతచేయవలెను.

## జిల్లాలో ప్రజలు పాటించవలసిన సూచనలు:

(1) జిల్లాలో 964 రెవిన్యూ గ్రామలకు గాను అత్యధిక భూగర్భజలము నూరు శాతం పైబడి వినియోగము గల 418 గ్రామాలను గుర్తించి వాటియందు కొత్త బోరుబావులు త్రవ్వడాన్ని నిషేదించడమైనది. (2) పై చట్ట ప్రకారము ఒక బోర్ రు బావి నుండి మరియొక బోరు బావికి కనీస మధ్య దూరము 250 మీటర్లు ఉండవలెను. (3) భూగర్భజల శాఖ, అధికారులు సిఫారసుల మేరకు బోరు బావులు త్రవ్వినచో పుర్తిగా విఫలమైన బోరు బావులకు రూ. 10000 వరకు ప్రాజెక్టు డైరెక్టరు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా నష్టపరిహరము నిబందనల మేరకు చెల్లించబడును. (4) చట్ట ప్రకారము అనుమతి లేకుండా వేయు బోర్లను తహశీల్దారు ద్వార సీజ్ చేయబడును. (5) ఊట చెరువులు/ చెక్ డ్యాములు, పారం పాండ్సు మొదలగు నీటి సంరక్షణ కట్టములను మీ బోరు బావుల దగ్గరలో నిర్మించుకొని భూగర్భజలాలను అభివృద్ధి పర్చండి మరియు వాటి సంరక్షణ మన అందరి బాధ్యత. (6) జిల్లాలోని ప్రజలందరు వారి ఇంటి ఆవరణలో వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మాణము చేపట్టాలి. వర్షము పడినప్పుడు భూమిలోకి నీరు ఇంకుతుంది. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనము పొందవచ్చును.

భూగర్భజల శాఖ, అనంతపురం ప్రగతి నివేదిక
2009-10 మరియు 2010-11 వార్షిక ప్రణాళిక మరియు సాధారణ ప్రగతి వివరములు

| వ. స. | పని వివరములు | 2009 -10 | | 2010 -11 | | |
|---|---|---|---|---|---|---|
| | | టార్గెట్ | సాధించినది | సంవత్సర టార్గెట్ | ఆగస్టు 2010 మాసమునకు సాధించినది | ఆగస్టు 2010 మాసము వరకు సాధించినది |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| ఎ | పరిశోధనలు | | | | | |
| 1 | స్పెషల్ కాంపొనెంట్ ప్లాను | 100 | 165 | 100 | 11 | 95 |
| 2 | ట్రైబల్ స్పెషల్ కాంపొనెంట్ ప్లాను | 10 | 11 | 10 | | 11 |
| 3 | ఎపివాల్టా | 10 | 14 | 10 | 2 | 10 |
| 4 | సాధారణములు | 980 | 202 | 980 | | 25 |
| 5 | త్రాగునీరు | | 37 | | 3 | 15 |
| 6 | మొత్తము | 1100 | 429 | 1100 | 16 | 156 |
| బి | ఎన్విరాన్ మెంటల్ క్లియరెన్స్ | | | | | |
| 1 | పరిశ్రమలు | | 10 | | | |
| 2 | గనులు | | 13 | | | |
| 3 | ఎత్తిపోతల పథకము | | | | | |
| 4 | ఇసుక త్రవ్వకము | | | | | |
| | ఇతరములు | | | | | |
| | మొత్తము | | 23 | | | |
| సి | బావుల త్రవ్వకము | | | | | |
| 1 | స్పెషల్ కాంపొనెంట్ ప్లాను | 5 | 5 | 5 | | |
| 2 | ట్రైబల్ స్పెషల్ కాంపొనెంట్ ప్లాను | 2 | | 2 | | |
| | మొత్తము | 7 | 5 | 7 | | |

ఇతర వివరములకు సంప్రదించివలసిన చిరునామా: ఉప సంచాలకులు, భూగర్భజల శాఖ, అనంతపురం 9393148063, 9393148064